పత్రికాప్రకటన:

31.01.2026

హైదరాబాదులో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ చెప్పారు. నాంపల్లి లో అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ ని శనివారం నాడు మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు లేకుండా ఇటువంటి ఆధునిక మల్టీ పార్కింగ్ కాంప్లెక్సు మరిన్ని హైదరాబాదులో రావాల్సిన అవసరం ఉందని అన్నారు. జర్మనీ టెక్నాలజీ తో ఏర్పాటుచేసిన ఈ 15 అంతస్తుల పార్కింగ్ కాంప్లెక్స్ నగర ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర పబ్లిక్ ఎంటర్ప్రైజెస్, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి శ్రీ మహమ్మద్ అజరుద్దీన్ మాట్లాడుతూ ఇటువంటి ఆధునిక పార్కింగ్ కాంప్లెక్స్ ల వల్ల హైదరాబాదులో పార్కింగ్ సమస్యకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ఫీజు తో ఇటువంటి పార్కింగ్ కాంప్లెక్స్ రావడం అవసరమని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో GHMC మేయర్ శ్రీమతి విజయలక్ష్మి ఆర్. గద్వాల్, GHMC డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (అర్బన్ ట్రాన్స్పోర్ట్) శ్రీ ఎన్వీఎస్ రెడ్డి, జంబాగ్ కార్పొరేటర్ శ్రీ రాకేష్ జైస్వాల్, హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంప్లెక్స్‌లోని థియేటర్ స్క్రీన్లు మరియు ఇతర సౌకర్యాలను వారు సందర్శించారు.

PPP ప్రాజెక్ట్ డెవలపర్లు డాక్టర్ కె. హరికిషన్ రెడ్డి, భావన రెడ్డి స్వాగతం పలికారు.

GHMC Mayor Smt. Vijayalakshmi R. Gadwal, GHMC Deputy Mayor Smt. Mote Srilatha Shobhan Reddy, Advisor to State Government on Urban Transport Sri NVS Reddy, Jambagh Corporator Sri Rakesh Jaiswal, PPP Project Developers, Novum Nampally Parking Pvt. Ltd. Managing Director Dr. K. Harikishan Reddy and Bhavana Reddy participated in the program. They have visited the theatre screens and other facilities in the complex.


GOVERNMENT OF TELANGANA
HYDERABAD METRO RAIL LTD
Inauguration of Multi-Level Parking Complex at Nampally
On 31st January, 2026
Chief Guest
SRI PONNAM PRABHAKAR
Guests of Honour
SRI MOHAMMED AZHARUDDIN
SMT. VIJAYA LAXMI R GADVAL
SRI M. ANIL KUMAR YADAV
SRI MIRZA RIYAZ UL HASSAN EFFENDI








NOVUM
ROONGTA
CINEMAS